# జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క రాక, నేటి ప్రజావాణి రద్దు

## జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్ బ్యూరో జనవరి 5, (ప్రజా జ్యోతి)**

సోమవారం (జనవరి 6)న జిల్లా ఇంఛార్జి మంత్రి సీతక్క జిల్లాలో పర్యటించనున్నారు. ఈ పర్యటన సందర్భంగా ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజా వాణి కార్యక్రమాన్ని రద్దు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మంత్రి సీతక్క జిల్లా పర్యటనలో భాగంగా పలు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారని అన్నారు. ఈ సందర్భంగా సోమవారం నిర్వహించే ప్రజావాణి రద్దు చేయడం జరిగిందని, ప్రజలు దీనిని గమనించి కలెక్టరేట్ కార్యాలయానికి రావద్దని తెలిపారు.




జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్

మంచిర్యాల - నిర్మల్ - కుమ్రంభీం - ఆసిఫాబాద్

సోమవారం | 6 | జనవరి | 2025 • పేజీలు : 7






2 లో..

**రోడ్డు భద్రత నిబంధనలు అందరూ తప్పనిసరిగా పాటించాలి: పోలీస్ కమిషనర్ ఐపిఎస్ ఎం.శ్రీనివాస్**

# రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా కమిషనరేట్ లో 5కే రన్



# ఆదిలాబాద్ లో వైభవంగా కొనసాగుతున్న మహా చండీ యాగం

**ఆదిలాబాద్ బ్యూరో జనవరి 5, (ప్రజా జ్యోతి)**

ఆదిలాబాద్ పట్టణంలోని డైట్ మైదానంలో నిర్వహిస్తున్న విశ్వశాంతి మహా యాగ మహోత్సవం అత్యంత వైభవంగా కొనసాగుతోంది. ఉమ్మడి జిల్లాలోని భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొంటున్నారు. వివిధ ప్రజాప్రతినిధులు పార్టీల నాయకులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ పెద్ద ఎత్తున విరాళాలు అందజేస్తున్నారు. యజ్ఞానికి తరలివచ్చే భక్తి జనానికి భోజన సౌకర్యాన్ని కూడా కల్పించారు. దాతలు ఈ కార్యక్రమానికి విరాళాలు అందజేస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆదివారం సాయంత్రం శ్రీరామ పల్లకి శోభయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణ జ్యోతి స్వరూపానంద స్వామీజీ, ఎమ్మెల్యే పాయల్ శంకర్ పాల్గొన్నారు. శోభయాత్ర పట్టణంలోని ప్రధాన వీధుల గుండా సాగింది. ఈ సందర్భంగా దేవుని నామస్మరణతో ఆధ్యాత్మికత చోటుచేసుకుంది. ఈ శోభయాత్రలో భారీ సంఖ్యల భక్తులు పాల్గొన్నారు.

# నేడు ఆదిలాబాద్ కు మంత్రి సీతక్క

## పలు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు

2 లో...

# రణరంగంగా మారిన కేశవ్ పట్నం

**అటవీశాఖ అధికారుల కార్డెన్ సెర్చ్**

**పలు ఇళ్లలో తనిఖీలు అక్రమ కలప స్వాదీనం**

**అటవీ శాఖ సిబ్బందిపై తిరగబడ్డ గ్రామస్తులు**

**అటవీ శాఖ సిబ్బంది దాడిలో ఒకరికీ తీవ్ర గాయాలు**

**ఆసుపత్రి కి తరలింపు**

**గ్రామస్తుల దాడిలో ద్వంసమైన అటవీ శాఖ వాహనం**

**గ్రామంలో కొద్దిసేపు ఉద్రిక్తత**



**ఆదిలాబాద్ బ్యూరో జనవరి 5, (ప్రజా జ్యోతి)**

ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలం కేశవ పట్నం గ్రామం ఆదివారం రణ రంగం గా మారింది. గ్రామం లో కొద్ది సేపు ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. అటవీశాఖ అధికారులు, సిబ్బంది ఆదివారం ఆ గ్రామంలో కార్డెన్ సర్చ్ నిర్వహించారు. దీంతో ఆ గ్రామం ఒక్క సారిగా రణరంగంగా మారింది. అటవీ శాఖ సిబ్బంది ప్రతి ఇళ్లు ను సోధా చేస్తూ నిల్వ ఉంచిన కలపను స్వాధీనం చేసుకుంటూ ట్రాక్టర్లలో నింపారు. అంతలోనే ఓ రైతు వ్యవసాయ పనులు ముగించుకొని ఇంటికి వస్తుండగా

మిగతా 2 లో...

# రైతుల అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం బాటలు

## ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

**కడెం, జనవరి 5 (ప్రజాజ్యోతి)**



రైతన్న మేలుకో ఏకైక ప్రభుత్వం తమదని, అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్నామని, రైతుల అభివృద్ధికి ప్రజాప్రభుత్వం బాటలు వేస్తుందని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. ఆదివారం కడెం మండలంలోని కడెం ప్రాజెక్ట్ దిగువన రబీ పంట సాగు చేసే రైతుల వ్యవసాయ పొలాలకు నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కడెం ప్రాజెక్టు మరమ్మత్తులకు రాష్ట్ర ప్రభుత్వం 9 కోట్ల 46 లక్షలు మంజూరు చేసిందని, పైలెట్ ప్రాజెక్ట్ గా తీసుకోని పూడికతీతకు పూనుకుందని తెలిపారు. పది ఏళ్ళ అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రాజెక్ట్ ను గాలికి వదిలేసిందని మండిపడ్డారు. ఒక సంవత్సరంలోనే ప్రాజెక్టుకు పునర్వైభవం తీసుకోచ్చామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి, జిల్లా ఇంచార్జి మంత్రి సీతక్క ప్రత్యేక చొరవతో కడెం ప్రాజెక్ట్ కు మళ్ళీ పూర్వ వైభవం సంతరించుకుందని, ఖానాపూర్ నియోజకవర్గ ప్రజల తరుపున ధన్యవాదాలు తెలిపారు. యాసంగి పంట పండించే రైతులు నీటిని పొదుపుగా వాడాలని సూచించారు. 17 వేల ఎకరాలకు నీరందుతుందని సకాలంలో పంటలను పండించాలన్నారు. త్వరలో రైతు భరోసా పథకం కింద 12 వేల రూపాయలు అందిస్తామని తెలిపారు. సాగు రైతులతో పాటు

మిగతా 2 లో...

# రణరంగంగా మారిన కేశవ్ పట్నం





(మొదటి పేజీ తరువాయి...)

అటవీ శాఖ సిబ్బంది తన ఇళ్లను తనిఖీ చేయాలని చూపించాలని కోరగా అందుకు అటు వైపు వెళుతుండగా గ్రామస్తులు అటవీశాఖ సిబ్బంది మధ్య తోపులాట జరిగింది. ఈ తోపులాటలో కేశవ్ పట్నం గ్రామా నికి చెందిన షేక్ జాఫర్ స్పృహ తప్పి కింద పడిపోయాడు. దీంతో గ్రామంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. కొపోద్రేక్తులైన గ్రామస్తులు ఒక్క సారిగా అట వీశాఖ సిబ్బందిపై దాడికి ఎగ బడ్డారు. ఈ దాడిలో అటవీ శాఖకు చెందిన ఒక ఉద్యోగికిగాయాలు కాగా వారి వాహనం స్వల్పంగా ద్వంసమైంది. వెంటనే అటవీశాఖ అధికారులు పోలీసులకు సమాచారం అందిం చారు. దీంతో ఇచ్చోడ సీఐ వెంటనే పోలీస్ బలగాలతో ఆ గ్రా మానికి చేరుకున్నారు. స్పృహ కోల్పోయిన షేక్ జాఫర్ అనే రై తును, అటవీ శాఖ ఉద్యోగిని హుటాహుటిన చికిత్స నిమి త్తం ఆదిలాబాద్ రిమ్స్ ఆస్పత్రి కి తరలించారు. గ్రామస్తులను మెప్పించి తమ వద్ద ఉన్న అక్ర మ కల్పన వెంటనే అప్పగించా లని చెప్పడంతో తమ వద్ద ఉన్న కలపని అటవీశాఖ సిబ్బం దికి గ్రామస్తులు అప్పగించారు. ఆకలపను అటవీ శాఖ సిబ్బంది, అధికారులు కలపను స్వాధీనం చేసుకొని వెనుదిరిగారు. సిఐ జోక్యంతో పరిస్థితి సద్దుమనిగింది. ఈ మేరకు ఇచ్చట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

## రైతుల అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం బాటలు

(మొదటి పేజీ తరువాయి...)

కౌలు రైతులకు సైతం ప్రభు త్వం చేయూత నందించనుంద ని పేర్కొన్నారు. కొందరు మూ ర్ఖులు రైతులను తప్పుద్రోవ ప ట్టించి ప్రభుత్వంపై బురదజెల్లే ప్రయత్నం చేశారన్నారు. ఈ కా ర్యక్రమంలో ప్రాజెక్ట్ అధికారు లు ఈఈ విట్టల్, డిఈ నవీన్, జెఈ లు నితిన్ కుమార్, విశా ల్, మురళి కృష్ణ, శ్రావణి, కాం గ్రెస్ పార్టీ నాయకులు, సతీష్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ రమేష్, తుమ్మల మల్లేష్, పడిగెల భూషణ్, తరి శంకర్, దుర్గ భవాని, జల, కసులభూమన్న, తదిత రులు పాల్గొన్నారు.

## నేడు ఆదిలాబాద్ కు మంత్రి సీతక్క

### పలు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపన లు

*ఆదిలాబాద్ బ్యూరో జనవరి 5, (ప్రజా జ్యోతి )*

తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి, మహిళా శిశు సంక్షేమ శాఖ, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి దనసరి అనసూయ సీతక్క నేడు (సోమవారం) ఆదిలాబాద్ కు రానున్నారు. ఈ అధికారికంగా మంత్రి సీతక్క పర్యటన ఖరారు అయ్యింది. ఇందుకు అదికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ముందుగా మంత్రి సీతక్క హైదరాబాద్ నుంచి నేరుగా ఆదిలాబాద్ కు చేరుకుంటారు. సోమవారం ఉదయం 10 గంటల ప్రాంతంలో ఆదిలాబాద్ పెన్ గంగ గెస్ట్ హౌస్ నుంచి నేరుగా ఆదిలాబాద్ రిమ్స్ కు చేరుకుంటారు. రిమ్స్ లో నూతనంగా నిర్మించిన మహిళా శక్తి క్యాంటీన్ కు ప్రారంభోత్సవం చేస్తారు. అనంతరం రిమ్స్ ఎదురు గా ఉన్న సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ ను సందర్శిస్తారు. అనంతరం మావల మండలం చిల్కూరి నగర్ లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారు. అనంత రం మావల మండల పరిషత్ (ఎం పి డి ఓ) కార్యాల యాన్ని సందర్శించి ఇందిరమ్మ ఇళ్ల ను మంజూరు చేస్తారు. అక్కడి నుండి దుబ్బగూడెం కు బయలు దేరి అక్కడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారు. 11;15 గంటలకు తిరిగి రిమ్స్ కు చేరుకొని ట్రాన్స్ జెండర్ ల కోసం నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను ప్రారంభిస్తారు. అనంతరం బాబు జగ్జీవన్ రాం విగ్రహం దగ్గరకు చేరుకుంటారు. అక్కడ జరిగే రోడ్డు రవాణా భద్రతా మాసోత్సవం లో పాల్గొంటారు. అనంతరం పద్మ నాయక గార్డెన్ లో జరిగే కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం సమావేశంలో పాల్గొంటారు.

## మానవత్వం చాటుకున్న అయ్యప్ప గురు స్వామి...

*వాంకిడి, జనవరి (ప్రజా జ్యోతి )/*



మండల కేంద్రంలోని శివ కేశవ ఆలయ ప్రాంగణంలో తనకు దొరికిన 1500 రూపాయల ను, పోగొట్టుకున్న సదరు వ్యక్తి ని,గాలించి తెలుసుకొని కమన గ్రామానికి చెందిన అద్దూరి దేవయ్యకు 1500 రూపాయలు ఇచ్చివేసి, తన మానవత్వాన్ని చాటుకున్నారు, సంతోష్ కొదురుపాక గురుస్వామిని వాంకిడి ప్రజలు అభినందించారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన గ్రామస్తులు సవాతి



*వాంకిడి, జనవరి 05 (ప్రజా జ్యోతి )*

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలంలోని సవతి గ్రామానికి చెందిన గ్రామస్తులు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై, బిఆర్ఎస్ పార్టీని వీడి ఆదివారం రోజు డిసిసి అధ్యక్షులు కొక్కిరాల విశ్వప్రసాద్, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు ఆధ్వర్యంలో వాంకిడి మండల నికి చెందిన పదిమంది బి ఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలోని చేరినారు, వాంకిడి మండల కాంగ్రెస్ పార్టీ గుర్నూలే నారాయణ ఆధ్వర్యంలో ఈ చేరికలు జరిగాయి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మెంగజీ, శివాజీ సంతోష్,రాగో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా కమిషనరేట్ లో 5కే రన్

*మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జనవరి 05(ప్రజాజ్యోతి )*

జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ ట్రాఫిక్ పోలీస్ ఆధ్వర్యంలో 5కే రన్ చేపట్టారు. ఇట్టి కార్యక్రమానికి రామగుండం పోలీస్ కమిషనర్ సీఎం శ్రీనివాస్ ఐపిఎస్., ఐజి ముఖ్య అతిథిగా హాజరై ముందుగా పోలీస్ గౌరవ వందనం స్వీకరించి సిపి అనంతరం శాంతి కపోతాలను ఎగరవేసి 5కే రన్ ను జెండా ఊపి ప్రారంభించి పోలీస్ అధికారులు, సిబ్బంది తో కలిసి కమిషనరేట్ కార్యాలయం నుండి మున్సిపల్ కార్యాలయం మీదుగా గాంధీ చౌరస్తా వరకు పెద్దఎత్తున 200మంది పోలీస్ అధికారులు, సిబ్బంది తో నిర్వహించిన 5కే రన్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ..వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే కుటుంబానికి ఆసరాగా ఉంటారని, వారి జీవితాలకు భరోసా ఉంటుందని సీపీ గారు తెలిపారు. డ్రైవింగ్ లైసెన్స్ ఉన్న వాహనదారులు మాత్రమే వాహనాలు నడపాలన్నారు. ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలని, ఎక్కువ శాతం మంది హెల్మెట్ ధరించకపోవడం వల్ల రోడ్డు ప్రమాదాల్లో విలువైన ప్రాణాలను పోగొట్టుకుంటున్నారన్నారు. కార్లు నడిపే వారు విధిగా సీటు బెల్టు పెట్టుకోవాలని, వాహనాలు నడిపే సమయంలో వాహనాలకు సంబంధించిన పత్రాలు అందుబాటులో ఉంచుకోవాలనీ ట్రాఫిక్ రూల్స్ పాటించాలని యువత తాత్కాలిక ఆనందం కోసం ర్యాష్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్, రాంగ్ రూట్ డ్రైవ్, చేస్తూ విలువైన ప్రాణాలు విడిస్తున్నారు, ప్రమాదాలకు గురై తల్లితండ్రులకు మనో వేదనను మిగిలిస్తున్నారు. తోటి వాహనదారులకు, ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్నారు అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, ప్రతి సంవత్సరం అవగాహన చైతన్య కార్యక్రమాలను నిర్వహిస్తున్నప్పటికీ తగ్గడం లేదని ప్రజలు చైతన్యవంతులై ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసు వారికి సహకరించాలన్నారు గత ఏడాది కాలంలో రామగుండం కమిషనరేట్ ట్రాఫిక్ పోలీస్ వారు ట్రాఫిక్ నిబంధనలు పాటించని వాహనదారులకు 13 కోట్ల రూపాయల జరిమానాలు విధించడం జరిగింది అని సిపి తెలిపారు. 5కే రన్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బందిని సిపి అభినందించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి, మంచిర్యాల ఏసీపీ ఆర్ ప్రకాష్, పెద్ద పెల్లి ఏసిపి జి కృష్ణ, బెల్లంపల్లి ఏసిపి రవికుమార్, జైపూర్ ఏసిపి వెంకటేశ్వర్లు, ఏ ఆర్ ఏ సి పి లు ప్రతాప్, సుందర్రావు , ట్రాఫిక్ ఇన్స్పెక్టర్లు అనిల్ కుమార్, సత్యనారాయణ, లు కమీషనర్ పరిధిలోని సిఐలు ఇన్స్పెక్టర్లు, ఎస్ఐ లు, సిబ్బంది పాల్గొన్నారు.

## వెడ్మ పరివార్ పెర్సపెన్ ఉత్స వాలను విజయవంతం చేయా లి



*ఆదిలాబాద్ బ్యూరో జనవరి 5, (ప్రజా జ్యోతి )*

పుష్య మాసాన్ని పురస్కరిం చుకొని ప్రతి ఏడాది వెడ్మ పరి వార్ కుటుంబ సమేతంగా నిర్వహించే పూజ కార్యక్రమాల ను విజయవంతం చేయాలని ఖానాపూర్ నియోజక వర్గ శాస నసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. ఆదివారం ఉ ట్నూర్ మండలం సుద్దాగూడ గ్రామంలో నిర్వహించిన వెడ్మ పరివార్ సమావేశంలో పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆదివాసులకు పుష్యమాసం చాలా పవిత్రమైనదని,ఎంతో భక్తి శ్రద్ధలతో నియమనిష్ఠలతో కుటుంబా ల, కితలవారీగా దేవతలను దర్శించుకోవడం తరతరాలుగా వస్తున్న ఆచారమని పేర్కొన్నా రు. వెడ్మ పరివార్ వారు నిర్వ హించే పూజ కార్యక్రమాల్లో ఎ లాంటి లోటుపాట్లు లేకుండా చూడాలని పెద్దలను కోరారు. 4 కితలవారు కచ్చితంగా కార్యక్ర మానికి హాజరవ్వాలని సూచించారు. ఆదివాసీల సంస్కృతి సంప్రదాయాలు చాలా గొప్పవ ని అన్నారు. నేటి యువతి, యువకులు సంస్కృతి సంప్ర దాయాలను మరువకూడద న్నారు. ప్రతి ఒక్కరూ తమ సం స్కృతి సంప్రదాయాలను కాపా డుకోని, భవిష్యత్ తరాలకు అందించాలన్నారు. ఈ కార్యక్ర మంలో వెడ్మ పరివార్ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## శబరి కి బయలుదేరిన అయ్యప్ప స్వాములు




*సిరికొండ జనవరి 5 (ప్రజా జ్యోతి )*

సిరికొండ మండలం కి చెందిన పలువురు అయ్యప్ప స్వామి దీక్షపరులు ఆదివారం శబరిమలై లోని అయ్యప్ప స్వామి దర్శించుకునేందుకు బయలుదేరి వెళ్లారు 41 రోజులు పాటు దీక్షలు చేపట్టిన అయ్యప్ప స్వాములు ఇరుముడిని నెత్తిన ఎత్తుకొని ప్రత్యేక వాహనాలు బయలుదేరి వెళ్లారు అత్యంత భక్తితో ప్రత్యేక పూజలు చేసి సిరికొండకు చెందిన మల్లేష్ గురుస్వామి దీక్షపరులకు ఇరుముడి కట్టి అప్పగించారు వందల మంది గ్రామస్తులు అయ్యప్ప స్వాములను దర్శించుకుని వైభవంగా ఘనంగా సాగనంపారు అనంతరం హనుమాన్ ఆలయంలో ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు వందలాదిమంది భక్తులు ఈ అన్నదానం ప్రసాదాన్ని స్వీకరించారు ఈ కార్యక్రమంలో దత్తు గురుస్వామి .ఓంప్రకాశ్ స్వామి. భోజ రెడ్డి స్వామి. రాజు స్వామి .దత్తు స్వామి. బావురావు స్వామి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# స్వయం ఉపాధి ఆటో మోటార్ రంగాన్ని కాపాడుకుందాం

## టియుసిఐ అదిలాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి జగన్‌సింగ్

**ఆదిలాబాద్‌బ్యూరో జనవరి 5, (ప్రజా జ్యోతి)**




తెలంగాణ ప్రోగ్రెసివ్ ఆటో & మోటర్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు జె.దళిత్ ఆది లాబాద్ జిల్లాలో ఆటో మోటా ర్ కార్మికుల పరిస్థితి దీన దిన గండం నూరేళ్ల ఆయుషుగా ఉందని అన్నారు. ఆదివారం అదిలాబాద్ జిల్లా కేంద్రంలో కొమరం భీమ్ భవన్ టి యుసి జిల్లా కార్యాలయంలో తెలం గాణ ప్రోగ్రెసివ్ ఆటో అండ్ మో టార్ వర్కర్స్ యూనియన్ జిల్లా నూతన జన రల్ బాడీ సమావేశం యూనియన్ జిల్లా అధ్యక్షుడు జె. దళిత్ అధ్యక్షత న జరిగింది. దీనికి ముఖ్యవ క్తగా విచ్చిన టియుసి అదిలా బాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి జగన్ సింగ్ మాట్లాడుతూ రెక్కాడితే గాని డొక్కాడని ఆ టో కార్మి కులు అడ్డాలపై కూ ర్చొని దీనస్థితిలో ఆలోచిస్తు న్నారని రాత్రి నేను ఇంటికి వెళ్తామా? కుటుంబాన్నిచూస్తామా ఇంట్లో అవసరాలకు బండి కిరాయి డబ్బులు సంపా దిస్తానా అని దీన స్థితిలో ఆటో మోటార్ కార్మికులు ఉన్నా రని తెలిపారు. తెలంగాణలో మ హాలక్ష్మి పథకం శ్రీకారం చుట్టి మహిళ లకు ఒక వరమైంది కానీ ఆటో డ్రైవర్లకు మాత్రమే శాపంగా మారిందని ఆయన ఆరోపించారు. మోటార్ కార్మి కులకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నిక ల వాగ్దానాలలో భాగంగా 12 వేల రూపాయలు సంవ త్సరా నికి ఇస్తానని చెప్పిన మాటను వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఒక వైపు పెట్రోల్ డీజిల్ రేట్లు పెరిగి ఆటో రంగం కార్మి కులు పరిస్థితి దుర్భరంగా ఉందని, ఆటో కార్మికులు గాని మోటార్ కార్మికు లకు గాని పెరిగిన ధరలు కనుగొనంగా చార్జీలు పెంచుతా మంటే ఆటోలు ఎక్కే పరిస్థితి లేదని, దీనివల్ల దానిపై ఆధార పడ్డ లక్షలాది మంది కార్మికుల కుటుం బాలు పూటగడవక రోడ్లపాలవుతున్నా రని వాపో యారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన రోడ్ సేఫ్టీ బిల్లును వెం టనే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలో సుమారు 6.5 లక్షల ఆటోలు ఉన్నాయని అన్నారు. ఆర్టీసీ తర్వాత అతిపెద్ద రెండు రంగం మోటార్ రంగమని అన్నారు. పర్యావ రణ పరిరక్షణ పేరుతో డీజిల్ పెట్రోల్ వాహనాల స్థా నంలో ఎలక్ట్రికల్ వాహ నాల వాడకాన్ని పెంచే విధానాన్ని ప్ర భుత్వం అవలం బిస్తుందని, అయితే అడ్డగోలుగా ఆటోలో తొలగించడం కాదు పాత ఆటో ల స్థానంలో ఎలక్ట్రికల్ వాహ నాలను ప్రభుత్వమే సబ్సిడీతో అందించాలని, ఆటో రేటు పెం చి ఫైనా న్సర్ల డీలర్ల జేబులు నింపే విధానం చర్య లను కార్మి క వర్గం తిప్పి కొట్టాలని కార్మికు లకు పిలుపునిచ్చారు. అనం తరం జిల్లా నూతన కమిటీని ఎన్నుకు న్నారు. గౌరవాధ్యక్షులు గా జగన్‌సింగ్, జిల్లా అధ్యక్షు లు గా జె.దళిత్, ప్రధాన కార్యదర్శిగా ఎస్‌కె.షకిల్, కోశాధికారి గా. ఎస్ కె. సాహిబాజ్, ఉ పాధ్యక్షు లుగా అబ్దుల్‌ఇర్ఫాన్, నీలగిరి యాద గిరి, అల్వాల సంతోష్, సహాయ కార్యద ర్శిగా అలాల్ గంగన్న, మహమ్మద్ ఇమ్రాన్, బోనగిరి శంకర్, కా ర్యవర్గ సభ్యులను రేంజర్ల రా జు, మేన పోశెట్టి, ఎస్.కె హమీ ద్, సుంకేవర్ స్వామి, అశోక్, కామ్రే పాండురంగ్, రమేష్, గం గన్న, ఎన్నుకున్నారు.

# నేడు కాంగ్రెస్ పార్టీ అదిలాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గం సమావేశం

## పిసిసి అధ్యక్షుడు, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శిల రాక

**ఆదిలాబాద్‌బ్యూరో జనవరి 6, (ప్రజా జ్యోతి)**

నేడు ఆదిలాబాద్ జిల్లా కేంద్రం లోని పద్మ నాయక గార్డెన్ లో అదిలాబాద్ పార్లమెంట్ నియో జకవర్గ కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించ నున్నారు. ఈ సమావేశానికి జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క, ఏఐసీసీ జాతీయ ప్రధాన కా ర్యదర్శి, తెలంగాణ రాష్ట్ర ఇన్చార్జ్ దీపాదాస్ మున్షీ, టిపిసి సి అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహే ష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ కార్య దర్శి విశ్వనాథ్, పలువురు పా ర్టీ కి చెందిన ఎమ్మెల్యేలు హాజ రు కానున్నారు. అదిలాబాద్ పార్లమెంట్ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీ తరపున ఎమ్మెల్యేలుగా ఎంపీ గా పోటీ చేసిన అభ్య ర్థులు జి ల్లా కాంగ్రెస్ కమిటీ కార్యవర్గ స భ్యులు మండల కాంగ్రెస్ కమి టీ అధ్యక్షులు జిల్లా కాంగ్రెస్ క మిటీ అనుబంధ విభాగాల చై ర్మన్లు కాంగ్రెస్ కమిటీ ముఖ్య నాయకులు సమావేశానికి హా జరుకానున్నారు. ఈ సమీక్ష స మావేశానికి జిల్లాలోని పార్టీ కా ర్యకర్తలు నాయకులు హాజరై విజయవంతం చేయాలని ఆది లాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్య నిర్వహణ అధ్యక్షుడు ఒ క ప్రకటనలో కోరారు.

# ఆలయ అభివృద్ధికి కృషి చేద్దాం



**బోథ్, జనవరి 5 (ప్రజా జ్యోతి)**

బోథ్ మండల కేంద్రానికి సమీపంలోని పెద్దార్ల గుట్ట ఆంజనేయ స్వామి ఆలయ అభి వృద్ధి కి అందరం కలిసి పని చేయాలని ఆలయ కమిటీ ఆదివారం ఏకగ్రీవ తీర్మా నాన్ని ఆమోదించింది. ఈ మేరకు ఆలయ ప్రాంగణంలో సభ్యులు సమావేశం అయ్యారు. అలాగే ఆలయ ప్రాంగణంలో నవగ్రహ మండపం నిర్మాణంతో పాటుగా ఆంజనేయ స్వామి విగ్రహ ఏర్పాటుకు సభ్యులు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ముఖ్యంగా ఆలయ ప్రాంగణాన్ని మరింత సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేందుకు గ్రవేల్ పోయించడంతో పాటు లెవలింగ్ పనులపై సభ్యులు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# శబరి కి బయలుదేరిన అయ్యప్ప స్వాములు



**సిరికొండ జనవరి 5 (ప్రజా జ్యోతి)**

సిరికొండ మండలం కి చెందిన పలువురు అయ్యప్ప స్వామి దీక్షపరులు ఆదివారం శబరిమలై లోని అయ్యప్ప స్వామి దర్శించుకునేందుకు బయలుదేరి వెళ్లారు 41 రోజులు పాటు దీక్షలు చేపట్టిన అయ్యప్ప స్వాములు ఇరుముడిని నెత్తిన ఎత్తుకొని ప్రత్యేక వాహనాలు బయలుదేరి వెళ్లారు అత్యంత భక్తితో ప్రత్యేక పూజలు చేసి సిరి కొండకు చెందిన మల్లేష్ గురుస్వామి దీక్షపరులకు ఇరుముడి కట్టి అప్పగించారు వందల మంది గ్రామస్తులు అయ్యప్ప స్వాములను దర్శించుకుని వైభవంగా ఘనంగా సాగనంపారు అనంతరం హనుమాన్ ఆలయంలో ఈ సందర్భంగా అన్న దాన కార్యక్రమం నిర్వహించారు వందలాదిమంది భక్తులు ఈ అన్నదానం ప్రసా దాన్ని స్వీకరించారు ఈ కార్యక్రమంలో దత్తు గురుస్వామి .ఓంప్రకాశ్ స్వామి. భోజ రెడ్డి స్వామి. రాజు స్వామి .దత్తు స్వామి. బావురావు స్వామి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# జాతీయ స్థాయి ప్రీమియర్ అ వార్డుకు చిత్రకారుడు సాజిద్

**కడెం, డిసెంబర్ 5 (ప్రజా జ్యోతి)**



కడెం మండలంలోని ఎలగడప గ్రామానికి చెందిన యువ చిత్ర కారుడు సాజిద్ ను జాతీయ స్థాయి ప్రీమియర్ అవార్డ్ కు ఎంపిక చేసినట్టు నేషనల్ ప్రీ మియర్ అవార్డ్స్ ఫౌండర్ పా రిపల్లి రవి శ్రీ తెలి పారు. జాతీ య స్థాయిలో చిత్రకారుడిగా రాణిస్తున్న సాజిద్ ను ఎంపిక చేశామని అన్నారు. ఈనెల 11 న హైదరాబాద్ లోని తెలంగా ణ సారస్వత పరిషత్ లో జరిగే కార్యక్రమంలో ఈ అవార్డ్ ను అందజేస్తా మని ఆయన పేర్కొ న్నారు. యువ చిత్రకా రుడు సా జిద్ జాతీయస్థాయి ప్రీమియర్ అవార్డుకు ఎంపిక కావడం ప ట్ల మండలంలోని కాంగ్రెస్ నా యకులు సతీష్ రెడ్డి, ముస్కు రాజేందర్ రెడ్డి, పడిగెల భూషన్, సత్యం చారి, తదితరులు అభినందించారు.

# శ్రీ సరస్వతి శిశు మందిరాలతో సంస్కారవంతమైన విద్య

## జిల్లాస్థాయి క్రీడ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

### బజార్‌హత్నూర్ శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాల విద్యార్థులు గెలుపొందిన విద్యార్థిని విద్యార్థుల ఉత్సాహం



**బజార్‌హత్నూర్ ప్రజా జ్యోతి 5 జనవరి**

బజార్ హత్నూర్ మండల కేంద్రంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాల విద్యార్థులు , భైంసా, శ్రీ సరస్వతి విద్యపీఠము సుభద్ర వాటిక ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఆదిలాబాద్ విభాగ్ స్థాయి ఖేల్ కూద్ పోటీలలో బజార్ హత్నూర్ పాఠశాల నుండి ఖోఖో బాలికల విభాగం లో ప్రథమ బజార్ హత్నూర్.ఖోఖో బాలురు విభాగం లో ద్వితీయ బజార్ హత్నూర్, కబ్బడి బాలురు విభాగం లో ప్రథమ బజార్ హత్నూర్, కబ్బడి బాలికల విభాగం లో ద్వితియ్ బజార్ హత్నూర్, 100m పరుగు పందెం లో ద్వితీయ దొంతుల యశ్వంత్,, 400m పరుగు పందెం లో పద్వాల్ హారతి ద్వితీయ, 200m పరుగు పందెం లో కొంగర్ల చైతన్య ప్రథమ, 100m పరుగు పందెం లో క్యాతం అక్షిత ద్వితీయ, హైజంపు లో కొంగర్ల చైతన్య ప్రథమ, బహుమతులు గెలుపొం దారు వీరిని ప్రబంధ కారిణి సభ్యులు, సమితి సభ్యులు, పాఠశాల ప్రధానాచా ర్యులు, వొర్ని వెంకటరమణ, ఆచార్య బృందం అభినందించారు.

# అట్టహాసంగా ప్రారంభమైన నిర్మల్ ఉత్సవాలు.



**నిర్మల్ అర్బన్ డిసెంబర్ 5 (ప్రజా జ్యోతి)**

జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో ఆదివారం నిర్మల్ ఉత్సవాల వేడుకలు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమం వేడుకలు నేటి నుంచి 7వ తేదీ వరకు కొనసాగనున్నాయి. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. నిర్మల్ ఉత్సవాల కార్యక్రమంలో భాగంగా వివిధ ప్రభుత్వ శాఖలు, ప్రైవేటు సంస్థల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను కలెక్టర్, అదనపు కలెక్టర్లు పరిశీలించారు. పాఠశాలల విద్యార్థులు, వ్యవ సాయ, గ్రామీణ అభివృద్ధి, మహిళా స్వయం సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లలోని వస్తువులను పరిశీలించి అభినందించారు. అనంతరం కలె క్టర్ మాట్లాడుతూ, నిర్మల్ జిల్లా చరిత్రను, సంస్కృతి క వారసత్వాన్ని చాటి చెప్పేందుకే ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సంబంధిత అధి కారులు కార్యక్రమాలను నిరంతరం పర్యవేక్షిస్తూ ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. నిర్మల్ మహోత్సవాల కార్యక్రమానికి జిల్లా ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# సబ్బండ వర్గాల అభ్యున్నతికి కృషి

### సీఆర్పీల సమస్యల పరిష్కారానికి కృషి

### ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

### సిఆర్టిల సమ్మె విరమణ



**ఆదిలాబాద్ బ్యూరో జనవరి 5, (ప్రజా జ్యోతి)**

తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న ప్రజా ప్రభుత్వం చేస్తుందని, సమస్యలు సాధన కోసం సమ్మె చేస్తున్న సిఆర్టి ల సమస్యలను సైతం ప్రభుత్వం దృష్టికి తీసు కెళ్లి పరిష్కరించేందుకు కృషి చే స్తానని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మబొజ్జు పటేల్ స్పష్టం చేశారు. ఉట్నూర్ మండల కేంద్రంలోని ఐటిడిఏ కార్యాలయం ఎదుట గత 20 రోజుల నుండి గిరిజన శాఖ సిఆర్టి ఉపాధ్యా యులు చేపడుతున్న నిరవధిక సమ్మె వద్దకు చేరుకొని ఉపా ధ్యాయులకు నిమ్మరసం ఇచ్చి సమ్మెను ఖానాపూర్ నియోజక వర్గ శాసనసభ్యులు వెడ్మ బొ జ్జు పటేల్ వీరమింపజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ ప్రజా ప్రభుత్వం సబ్బం డ వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తుందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం గిరిజన శాఖను పూ ర్తిగా విస్మరించిందన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పాటైన వెంటనే ధర్నాచోక్ లను ఎత్తివేసామని తెలిపారు. కొందరు బిఆర్ఎస్ నాయకులు ప్రభుత్వంపై బుర దజల్లే ప్రయత్నం చేస్తున్నార న్నారు. గత పది ఏళ్ళు అధికా రంలో ఉండి ఏం చేశారో చెప్పా లన్నారు. జిల్లా ఇంచార్జీ మంత్రి సీతక్క దృష్టికి సిఆర్టిల సమ స్యలను తీసుకెళ్లామని తెలిపా రు. త్వరలో సీఎం రేవంత్ రెడ్డి తో మాట్లాడి డిమాండ్లను పరి ష్కరించే విధంగా చర్యలు చేప డతామన్నారు. పాఠశాలల అ భివృద్ధికి ప్రజా ప్రభుత్వం నిరం తరం కృషి చేస్తుందని అన్నా రు. డైట్ చార్జీలను పెంచి వి ద్యార్థులకు నాణ్యమైన భోజ నం తోపాటు విద్యను అందిస్తు న్నామని తెలిపారు. ప్రతిపక్షా ల నాయకులు ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం మానుకోవా లన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, సి ఆర్టి ఉపాధ్యాయులు తదిత రులు పాల్గొన్నారు.

## రైతును రాజు చేయడమే ల క్ష్యంగా ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోంది

### ఖానాపూర్ నియోజకవర్గ శా సనసభ్యులు వెడ్మ బొజ్జు పటే ల్



**ఆదిలాబాద్ బ్యూరో జనవరి 5, (ప్రజా జ్యోతి)**

రైతన్న సంక్షేమమే రాష్ట్ర ప్రభు త్వ ధ్యేయమని ఖానాపూర్ నియోజకవర్గ శాసన సభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నా రు. ఆదివారం ఖానాపూర్ మం డలం లోని మేడంపల్లి వద్ద గల సదర్మాట్ కెనాల్ ద్వారా దిగువ న యాసంగి పంట సాగుకు నీ టిని విడుదల చేశారు. ఈ సం దర్భంగా ఎమ్మెల్యే మాట్లాడు తూ రైతును రాజు చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృ షి చేస్తుందన్నారు. వరంగల్ డి క్లరేషన్ లో ఇచ్చిన ప్రతి హామీ ని నెరవేర్చుతున్నామన్నారు. రైతు సంక్షేమాన్ని కోరే ఏకైక ప్రభుత్వం తమదని పేర్కొన్నారు. సధర్మాట్ కెనాల్ ను అభి వృద్ధి పర్చి రైతుకు మేలు చేకూ రేలా ప్రభుత్వం కృషి చేస్తోంద ని తెలిపారు. రైతులెవరు దిగు లు చెందకుండా అధికారుల సూచనల మేరకు పంటలను పండించాలని సూచించారు. ప్రతి పంటకు నీరందిస్తామన్నా రు. ఈ కార్యక్ర మంలో అధికా రులు, ప్రజా ప్రతినిధులు, కాం గ్రెస్ పార్టీ నాయకులు తదిత రులు పాల్గొన్నారు.

# రైతుల అభివృద్ధికి కృషి చేయాలి





### కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం కల్పిస్తాం

### చెక్ పోస్ట్ లలో వాహనాల అనుమతి రద్దు సరికాదు

### ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

### అట్టహాసంగా జన్నారం మార్కెట్ కమిటీ పాలకవర్గం ప్రమాణం

**ఆదిలాబాద్ బ్యూరో జనవరి 5, (ప్రజా జ్యోతి)**

నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం రైతులకు మేలు చేసే విధంగా పనిచేయా లని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు ప టేల్ పేర్కొన్నారు. ఆదివారం జన్నారం మండలంలోని వ్యవ సాయ మార్కెట్ కమిటీ ఆవర ణలో వ్యవ సాయ మార్కెట్ క మిటీ నూతన పాలక వర్గ ప్రమా ణ స్వీకార మహోత్సవంలో ఆ యన పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. పార్టీలో కష్టపడ్డ ప్రతి కార్యకర్త కు సముచిత స్థానం కల్పిస్తా మని అన్నారు. అన్ని వర్గాలకు మేలు చేకూరేలా పాలకవర్గాన్ని నియ మించడం జరిగిందని తెలిపారు. నూత నంగా ఎన్నికైన వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం రైతన్నలకు ఎల్ల వే ళలా అందుబాటులో ఉంటూ వారి అభి వృద్ధికి కృషి చేయాల న్నారు. పార్టీలో ఉన్న ప్రతి కా ర్యకర్త జనం మెచ్చే నాయ కుడి గా ఎదగాలని అన్నారు. క్షేత్ర స్థాయిలో ఉండి ప్రజల సమ స్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. అమ్ముడుపోయే తత్వం తనది కాదని, ప్రజా సేవె తన లక్ష్యమని ఎమ్మెల్యే పేర్కొ న్నారు. కార్యకర్తలే పార్టీకి పట్టు కొమ్మ లని అన్నారు. రాబోయే స్థానిక ఎన్ని కల్లో అందరికీ స మన్యాయం చేస్తామ న్నారు.

### చెక్ పోస్టులలో వాహనాల అనుమతి రద్దు సరికాదు

టైగర్ జోన్ లో రాత్రి వేళలో అ టవి ప్రాంతంలో వాహనాల అనుమతి రద్దు చేస్తూ ఫారెస్ట్ అధికారులు తీసుకున్న నిర్ణ యం పై ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సంద ర్భంగా మీడియాతో మాట్లాడుతూ ఫారెస్ట్ అధికా రులు వాహనాల రాకపో కలపై అనుమతి రద్దు చేయడం సరి కాదని పేర్కొన్నారు. తాను రా ష్ట్ర వైల్డ్ లైఫ్ బోర్డు మెంబర్ ను అని, తనకు ఎలాంటి సమాచా రం లేకుండా ఫారెస్ట్ అధికారు లు వాహనాల అనుమతులు రద్దెలా చేస్తారో చెప్పాలన్నారు. ఎన్నడూ లేని విధంగా ఈ ఆం క్షలను విధించడం సరికాదని, దీని మూలంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడతార న్నారు. చిన్న వాహనాల అనుమతిపై సీఎం రేవంత్ రెడ్డి, అటవీ శాఖ మంత్రి కొండ సురేఖ దృష్టికి తీ సుకెళ్ళి సమస్య పరిష్కారమ య్యేలా మాట్లాడతాన న్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చల్లని మనసుని చాటుకున్న... చట్ల ఉమేష్





### -సాగు దారి సాఫీగా లేక సాగుదారుల ఇక్కట్లు

### -బురద దారి సమస్య చట్ల ఉమేష్ దృష్టికి

### -అన్నదాతల ఆవేదనను అర్థం చేసుకుని ఎర్ర మట్టి దారి నిర్మించి

### -చట్ల ఉమేష్ సామాజిక సేవకు సలాం కొట్టిన రైతులు

### -సొంత నిధులతో దారి బాగు

### -బురద దారికి చట్లతో చెల్లు

### -అభినందనలు తెలిపిన అన్నదాతలు

**బోథ్, జనవరి 5 (ప్రజాజ్యోతి)**

బోథ్ మండల కేంద్రంలోని బోథ్-బి, మేడి శివారం, హనుమాన్ నగర్ రైతులు తమ పొలాలకు వెళ్లేందుకు నిత్యం అవస్థలు పడుతున్నారు. ఈ సమ స్యను స్థానిక రైతులు మండల కేంద్రా నికి చెందిన సామాజిక కార్యకర్త సొసైటీ డైరెక్టర్ చట్ల ఉమేష్ దృష్టికి తీసు కెళ్లారు. వెంటనే స్పందించిన ఉమేష్ అక్కడికి వెళ్లి రైతులు పడుతున్న ఇబ్బం దులను గమనించి సమస్యను పరిష్కరి స్తానని వారికి హామీ ఇచ్చారు. దీంతో ఆదివారం ఆయన సొంత నిధులతో గత కొన్నేళ్లుగా బురదమయంగా ఉన్న దారిని బాగు చేయించి మధ్యలో సిమెంటు పైప్ వేయించి, మొరం పోయించి దారిని బాగు చేయించారు. దీంతో గత కొన్నేళ్లుగా రైతన్నలు పడు తున్న సమస్య పరిష్కారం అవడంతో వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ సంద ర్భంగా శివారం రైతులు తెలుపుతూ తాము పడుతున్న సమస్యను చెప్పిన వెంటనే పరిష్కరించిన ఆయనకు కృత జ్ఞతలు తెలియజేశారు. చట్ల ఉమేష్ చల్లని మనసు చాటుకున్నందుకు తాము ఎంతగానో ఆనందపడుతున్నా మని తమ బాధలు బురద ఇక్కట్లు నేటి నుండి దూరమయ్యేలా చేసినందుకు ఆయనకు అభినందనలు అని అన్నదా తలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతులు రావుల శంకర్, కుమ్మరి రాజు, పుదారి నర్సయ్య, షేర కిషన్, లక్ష్మినారా యణ, చాంద్ పాషా, చంద్రమోహన్, భగవాన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# నిర్మల్ ఉత్సవాలలో అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు





**నిర్మల్ అర్బన్ జనవరి 05 ( ప్రజాజ్యోతి )**

నిర్మల్ ఉత్సవాలలో భాగంగా ఆదివారం సాయంత్రం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేశ్, నిర్మల్, ముధోల్ శాసనసభ్యులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి, రామారావు పటేల్, ఎస్పీ జానకి షర్మిలతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నిర్మల్ జిల్లా చరిత్ర, సాంస్కృతిక వారసత్వాన్ని భవిష్యత్ తరాలకు తెలియజేయాలనే సంకల్పంతో ఈ వేడుకలను నిర్వహిస్తున్నామని తెలిపారు. నిర్మల్ ఉత్సవాలలో పాల్గొన్న ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలియజేశారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలందరికి భాగస్వామ్యంతో ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాకు చెందిన పలువురు కళాకారులు, విద్యార్థులచే ఏర్పాటు చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు సందర్శకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. జిల్లా చరిత్రకు సంబంధించిన వివరాలను ప్రొఫెసర్ డా. మురళి ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను కలెక్టర్, ఎస్పీ, ఎంపీ, శాసనసభ్యులు, అదరపు కలెక్టర్లు, అధికారులు, తదితరులు సందర్శించారు. అనంతరం ప్రజా ప్రతినిధులను జిల్లా కలెక్టర్, శాలువాతో సన్మానించి, జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్ లు, అదనపు ఎస్పీలు రాజేష్ మీనా, ఉపేంద్ర రెడ్డిలు, బైంసా మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్ రావు పటేల్, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు, సందర్శకులు పాల్గొన్నారు.

## అన్నం పరబ్రహ్మ స్వరూప అన్నిదాలకంటే- అన్నదానం గొప్పది



**బెల్లంపల్లి, జనవరి 06(ప్రజాజ్యోతి )**

మంచిర్యాల జిల్లా;బెల్లంపల్లి పట్టణం ఆదివారం రోజున అమ్మ ఒడి ఎన్ జి ఒ అన్నదాత ప్రాజేక్ట్ మరియు టెక్నో డాన్స్ అకాడమీ ఆద్వర్యంలో అన్నమో రామచంద్ర అని అలమటించేఎందరో...ఆకలి తీరుస్తూ బండి అనురాధ జ్ఞాపకార్థంగా వారి కుటుంబ సభ్యులు కూతురు సల్ల ఆకాంక్ష, చెల్లెలు సల్ల రజిత కృష్ణ వేణి, బొడ్డు లలిత, మంద సునీత, మరుదలు కొండు శ్రావణి, మేనకోడలు కొండు మహల్స సహకారంతో అన్నదాన కార్యక్రమము యాచకులకు, నిరుపేదలకు, కూలీలకు,బాటసారులకు, సుమారు 200 మందికి అన్నదానం చేయడం జరిగింది. అమ్మ ఒడి అన్నదాత ప్రాజేక్ట్ వ్యవస్థాపకులు అజ్మీరా మోహన్ మంచిర్యాల జిల్లా బ్రాంచ్ మేనేజర్, టెక్నో డాన్స్ అకాడమీ గ్రాండ్ మాస్టర్ హనుమాండ్ల మధుకర్ మాట్లాడుతూ అమ్మఒడి అన్నదాత ప్రాజెక్టులో భాగంగా 306వ వారల సందర్భంగా అన్నదాన కార్యక్రమం విజయవంతంగా సాగింది ఆకలితో ఉన్నవారికి ఆకలి తీర్చడం సంతోషాన్నిచ్చిందన్నారు దాతలకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దాతల కుటుంబ సభ్యులు అమ్మ ఒడి సభ్యులు హనుమాండ్ల సువర్ణ,మల్లక్క, సిద్దమల్ల రఘు, బొమ్మెకంటి బాల కృష్ణ,లెంకల శ్రావణ్ కుమార్ (సన్నియాదవ్), కాపురపు కిరణ్, రేగుశెట్టి సురేష్ యం డి యుసుఫ్, చెందుపట్ల లింగ మూర్తి, పాల్గొన్నారు.




## శబరి కి బయలుదేరిన అయ్యప్ప స్వాములు

**సిరికొండ జనవరి 5 (ప్రజాజ్యోతి )**

సిరికొండ మండలం కి చెందిన పలువురు అయ్యప్ప స్వామి దీక్షపరులు ఆదివారం శబరిమలై లోని అయ్యప్ప స్వామి దర్శించుకునేందుకు బయలుదేరి వెళ్లారు 41 రోజులు పాటు దీక్షలు చేపట్టిన అయ్యప్ప స్వాములు ఇరుముడిని నెత్తిన ఎత్తుకొని ప్రత్యేక వాహనాలు బయలుదేరి వెళ్లారు అత్యంత భక్తితో ప్రత్యేక పూజలు చేసి సిరికొండకు చెందిన మల్లేష్ గురుస్వామి దీక్షపరులకు ఇరుముడి కట్టి అప్పగించారు వందల మంది గ్రామస్తులు అయ్యప్ప స్వాములను దర్శించుకుని వైభవంగా ఘనంగా సాగనంపారు అనంతరం హనుమాన్ ఆలయంలో ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు వందలాదిమంది భక్తులు ఈ అన్నదానం ప్రసాదాన్ని స్వీకరించారు ఈ కార్యక్రమంలో దత్తు గురుస్వామి .ఓంప్రకాశ్ స్వామి. భోజ రెడ్డి స్వామి. రాజు స్వామి .దత్తు స్వామి. బావురావు స్వామి గ్రామస్తులు పాల్గొన్నారు

## ఘనంగా డాక్టర్ ప్రసన్న హరికృష్ణ జన్మదిన వేడుకలు

### డాక్టర్ ప్రసన్న హరికృష్ణ విజయానికి పట్టభద్రులు కృషి చేయాలి

**సిరికొండ జనవరి 5 ( ప్రజా జ్యోతి )**

రిటైర్డ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ప్రసన్న హరికృష్ణ ఎమ్మెల్సీ అభ్యర్థిగా గెలిపించడానికి పట్టభద్రుల ఓటర్లు కృషి చేయాలని ప్రసన్న హరికృష్ణ మిత్రుడు బలరాం జాదవ్ అన్నారు ఆదివారం మండల కేంద్రంలో ప్రసన్న హరికృష్ణ జన్మదిన వేడుకలు ఆయన మిత్రులు ఆత్మీయులు పూర్వ విద్యార్థులు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ప్రసన్న మిత్రుడు బలరాం జాదవ్ మాట్లాడుతూ ప్రసన్న హరికృష్ణ పేద విద్యార్థులకు ఎంతగానో కృషి చేశారని తను రాసిన పుస్తకాలు ఎందరికో ఉచితంగా పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విధంగా విద్యార్థులకు అందజేశారని అన్నారు తను అసిస్టెంట్ ప్రొఫెసర్ గా ఉన్న సమయంలో 30% జీవితంలోని డబ్బులు పేద విద్యార్థులకు సాయం చేసే మంచి గుణం ఉన్న వ్యక్తిని అన్నారు అదిలాబాద్ మెదక్ కరీంనగర్ నిజామాబాద్ రెబల్ అభ్యర్థిగా పట్టభద్రుల ముందుకు వస్తున్నారని అన్నారు ప్రసన్న హరికృష్ణ పట్టభద్రులందరూ గెలిపించుకొని పెద్దల సభకు పంపాలని కోరారు స్వార్థం లేని మంచి మనిషిని శాసనమండలికి పంపించే విధంగా ప్రసన్న హరికృష్ణ మిత్రులు పూర్వ విద్యార్థులు ఆత్మీయులు కష్టపడాలని కష్టపడితేనే ఫలితం దక్కుతుందని బలరం జాదవ్ అన్నారు ఈ కార్యక్రమంలో వెంకటే . రమణ గౌడ్ .అల్లం సాయి కృష్ణ. శ్రీనివాస్ కిషోర్ గణేష్ స్వామి నవీన్ తదితరులు పాల్గొన్నారు

## సమ్మెలో హమాలీ కార్మికులు

### కొన్ని చావు కదా దుకాణాల్లో నిలిచిపోయిన బియ్యం సరఫ రా

**ఇచ్చోడ రూరల్ జనవరి 5, (ప్రజా జ్యోతి )**




తమ సమస్యలు పరిష్కరించా లని హమాలీ కార్మికులు గత కొన్ని రోజులుగా సమ్మె నిర్వహిస్తున్నారు. దీంతో పౌర సర ఫరాల శాఖ గిడ్డంగుల ద్వారా సరఫరా అవుతున్న బియ్యం రవాణా పూర్తి స్థాయి లో నిలిచిపోయింది. చౌక ధర దుకాణా లకు బియ్యం సరఫరా కావడం లేదు. దీంతో వినియోగదారు లు ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు. పౌరసరపరాల శాఖ అధికారులు దీనికి ప్రత్యమ్నా య మార్గాలను కూడా చేపట్ట డం లేదు. అమలి కార్మికులు చేస్తున్న సమ్మె కొనసాగుతూనే ఉంది. గత జనవరి ఒకటవ తేదీ నుంచి ప్రారంభమైన ఈ సమ్మె నేటికీ నీ కొనసాగుతూనే ఉంది. హమాలి కార్మికులు త మ సమస్యలను పరిష్కరించా లని డిమాండ్ చేస్తూనే ఉన్నా రు. హమాలీల కూలి రెట్లు ప్ర భుత్వం పెంచినప్పటికీ ఆ జీవో ను అధికారులు అమలుపరచ డం లేదని, తక్షణమే ఆ జీవో ను అమలు పరిచి హమాలీ కా ర్మికుల కూలిరేట్లను పెంచాలని వారు డిమాండ్ చేశారు. తమ సమస్యలు పరిష్కరించే వరకు తమఆందోళన కొనసాగిస్తూనే ఉంటామని హెచ్చరించారు.

## ఘనంగా డాక్టర్ ప్రసన్న హరికృష్ణ జన్మదిన వేడుకలు

### డాక్టర్ ప్రసన్న హరికృష్ణ విజయానికి పట్టభద్రులు కృషి చేయాలి







**సిరికొండ జనవరి 5 ( ప్రజా జ్యోతి )**

రిటైర్డ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ప్రసన్న హరికృష్ణ ఎమ్మెల్సీ అభ్యర్థిగా గెలిపించడానికి పట్టభద్రుల ఓటర్లు కృషి చేయాలని ప్రసన్న హరికృష్ణ మిత్రుడు బలరాం జాదవ్ అన్నారు ఆదివారం మండల కేంద్రంలో ప్రసన్న హరికృష్ణ జన్మదిన వేడుకలు ఆయన మిత్రులు ఆత్మీయులు పూర్వ విద్యార్థులు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ప్రసన్న మిత్రుడు బలరాం జాదవ్ మాట్లాడుతూ ప్రసన్న హరికృష్ణ పేద విద్యార్థులకు ఎంతగానో కృషి చేశారని తను రాసిన పుస్తకాలు ఎందరికో ఉచితంగా పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విధంగా విద్యార్థులకు అందజేశారని అన్నారు తను అసిస్టెంట్ ప్రొఫెసర్ గా ఉన్న సమయంలో 30% జీవితంలోని డబ్బులు పేద విద్యార్థులకు సాయం చేసే మంచి గుణం ఉన్న వ్యక్తిని అన్నారు అదిలాబాద్ మెదక్ కరీంనగర్ నిజామాబాద్ రెబల్ అభ్యర్థిగా పట్టభద్రుల ముందుకు వస్తున్నారని అన్నారు ప్రసన్నహరికృష్ణపట్టభద్రులందరూ గెలిపించుకొని పెద్దల సభకు పంపాలని కోరారు స్వార్థం లేని మంచి మనిషిని శాసనమండలికి పంపించే విధంగా ప్రసన్నహరికృష్ణ మిత్రులు పూర్వ విద్యార్థులు ఆత్మీయులు కష్టపడాలని కష్టపడితేనే ఫలితం దక్కుతుందని బలరం జాదవ్ అన్నారు ఈ కార్యక్రమంలో వెంకటే .రమణ గౌడ్ .అల్లం సాయి కృష్ణ. శ్రీనివాస కిషోర్ గణేష్ స్వామి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## నిర్మల్ ఉత్సవాల పేరిట పార్కింగ్ దోపిడీ...




**నిర్మల్ అర్బన్ జనవరి 05 ( ప్రజాజ్యోతి )**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న 'నిర్మల్ ఉత్సవాలు' కొందరికి వరంగా మారిందని, పార్కింగ్ దోపిడీని ఆపివేయాలని ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షుడు సయ్యద్ హైదర్ ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. నిర్మల్ చరిత్ర, సంస్కృతిని భావితరాలకు అందించాలని ఎన్టీఆర్ స్టేడియంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో వాహనాల పార్కింగ్ పేరిట ప్రజలను దోచుకుంటున్నారన్నారు. నిర్మల్ చరిత్ర , సాంస్కృతి పట్ల ప్రజలను చైతన్యం చేయడెమో గాని వాహనదారులకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నరన్నారు. కారు పార్కింగ్ కోసం 50 రూపాయలు, ద్విచక్ర వాహనాలకు 20 రూపాయలు తీసుకుంటున్నారని మండిపడ్డారు. దీంతో వాహనదారులు అసహనం వ్యక్తం చేస్తున్నారని, ఉచితంగా పార్కింగ్ ఏర్పాటు చేయాలని కోరారు.

## క్రికెట్ అకాడమీలో మొదటి బ్యాచ్ ను ప్రారంభించిన బెల్లంపల్లి ఏసిపి రవికుమార్



**బెల్లంపల్లి, జనవరి 06(ప్రజాజ్యోతి )**

బెల్లంపల్లిలో ఇటీవల నూతనంగా ఏర్పాటు చేసిన మురళి మెమోరియల్ క్రికెట్ అకాడమీ లో మొదటి బ్యాచ్ శిక్షణను బెల్లంపల్లి ఎ సి పి రవికుమార్ ఆదివారం రోజున ప్రారంభించారు. ఈ బ్యాచ్ లో 15 మంది శిక్షణ పొందడానికి చేరారు. ఈ సందర్భంగా ఎ సి ఆర్ పి రవికుమార్ మాట్లాడుతూ క్రికెట్ అకాడమీ వల్ల క్రీడాకారులు మరింత రాణించాడానికి అవకాశం ఉంటుందన్నారు. ఈ ప్రాంతంలో క్రికెట్ అకాడమీ ఏర్పాటు చేయడం హర్షనీయమన్నారు. మొదటి బ్యాచ్ ను ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. మున్సిపల్ చైర్మన్ పర్సన్ శ్వేత మాట్లాడుతూ క్రికెట్ అకాడమికీ తగిన సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు నాతరి స్వామి,శ్రీధర్,లయన్స్ క్లబ్ సభ్యులు రాజమల్లు,అకాడమీ కోఆర్డినేటర్ అల్లం వెంకటేశ్వర్లు, ఒకేషనల్ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ రాజేష్, అకాడమీ సభ్యులు పైడిమల్ల నర్సింగ్, రాజేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## భీమన్న దేవార జెండా పండుగను ఘనంగా నిర్వహించాలి...



**బెజ్జూర్ జనవరి 5( ప్రజా జ్యోతి ):**

మండల కేంద్రంలో ఆదివారం ఆదివాసీ భవనంలో ఏర్పాటుచేసిన సమావేశంలో.ఆదివాసీ కొలవార్ సంక్షేమ సంఘం బెజ్జూర్ మండల అధ్యక్షులు పెద్దల సంతోష్ మాట్లాడుతూ ఆదివాసీ కొలవార్ జాతీయ అధ్యక్షులు శ్రీ సుంకే కిష్టయ్య గారు మరియు రాష్ట్ర అధ్యక్షులు శ్రీ బుర్స పోచయ్య గారిఆదేశాల మేరకు ఈనెల జనవరి 8న రాష్ట్రంలో ఉన్నటువంటి అన్ని జిల్లా కేంద్రాలలో, మండలాలలో, గ్రామ గ్రామాన 23వ భీమన్న దేవార జెండా ఆవిష్కరణ చేయాలి మరియు ఆదివాసీ కొలవార్ ఆత్మగౌరవ దినోత్సవాన్ని జరుపుకోవాలని అదేవిధంగా మన ఆదివాసీ కొలవార్ ఆడపడుచు లక్ష్మి దేవారను ఊరేగించి అనంతరం ఆటపట చేయాలని, మన సంస్కృతి, సాంప్రదాయాలను, ఆచరాచారాలను కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఎంతైనా ఉంది అని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో అత్రం భక్కయ, ఇంజిరి రాజారాం, మండల గౌరవ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు మనేపెల్లి మల్లేష్, మండల యువజన అధ్యక్షులు మనేపెల్లి వెంకటేష్, యువజన ప్రధాన కార్యదర్శి మనేపెల్లి గణేష్, మండల సంస్కృతి కార్యదర్శి సంద్ర మల్లేష్, సర్ మెడి కొడప శంకర్, మండల గౌరవ అధ్యక్షులు అత్రం శక్కరం, అధ్యక్షులు కోరేత తిరుపతి, సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు పొర్తేటి శ్రీదేవి, అమృత, పోర్సెట్టి పద్మ, మమత, పోల్క వెంకటేష్ ఆదివాసీ కొలవార్ జిల్లా సహాయక కార్యదర్శి, పెద్దలు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## వైద్య పరీక్ష చేయించుకున్న ఎమ్మెల్యే

**జన్నారం జనవరి 5( ప్రజా జ్యోతి న్యూస్ )**

జన్నారం – పట్టణంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరంలో ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు వైద్య పరీక్ష చేయించుకున్నారు. ఆదివారం మధ్యాహ్నం జన్నారం పట్టణంలో ప్రజల కోసం ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. శిబిరాన్ని ఎమ్మెల్యే సందర్శించారు. అనంతరం ఆయన వైద్య పరీక్ష చేయించుకున్నారు. ప్రజలం మేలు కోసం ఉచిత వైద్య సేవలు నిర్వహించడం సంతోషంగా ఉందని ఆయన అన్నారు. కార్యక్రమంలో మెగా వైద్య శిబిరం నిర్వహకులు ఎర్ర చంద్రశేఖర్ పాల్గొన్నారు.



# రాజకీయ నాయకుల్లో కనిపించని ప్రజాసేవ

### ప్రజా సేవ పేరుతో పార్టీ పేరు చెప్పుకొని పబ్బం గడుపుకుంటున్న రాజకీయ నాయకులు

**కొమురం భీం జిల్లా ప్రతినిధి జనవరి 05 ప్రజా జ్యోతి**

ప్రజా సేవ ను మరిచిపోయిన పార్టీ నాయకులు అధికారపక్షం పార్టీ అయితే తమ అధికారాన్ని కాపాడుకోవడానికి ప్రయత్నించడమే తప్ప సంపూర్ణ ప్రజా సేవ చేయలేని పరిస్థితి పార్టీల పేరుతో తమ తమ ఆస్తులను కాపాడుకోవడానికి పార్టీ కండువాళ్లు మార్చుతూ పబ్బం గడుపుకుంటున్న పార్టీ నాయకులు ఎందరో కొమరం భీం జిల్లా కేంద్రంలోని ప్రజా నాయకుల్లో ప్రజాసేవ కనిపించని వైనం




ప్రజల కోసం తమ వంతుగా సేవ చేసే దృఢ సంకల్పంతో పార్టీలో చేరే నాయకులు పార్టీలో చేరాక తమ తమ అవసరాల నిమిత్తం ఆస్తులను కాపాడుకోవడానికి అంతస్తులను కూడగట్టుకోవడానికి ప్రయత్నించడమే తప్ప ప్రజా సేవని మర్చిపోయిన పాలకులు రాజకీయ పార్టీలు మారుతూ ప్రజా అభివృద్ధి ధ్యేయంగా తాను పని చేస్తున్నామని నమ్మబలికే ప్రయత్నమే తప్ప జిల్లా కేంద్రంలో కనిపించని అభివృద్ధి పరిపాలన యాది మరిచిన పాలకవర్గం ఒకరిద్దరి నాయకులకు జిల్లా అధికార యంత్రం దాసుహంగా మారిన సందర్భం ప్రజా అవసరాల నిమిత్యం నిత్యం ప్రజలు తమ సమస్యలను ప్రభుత్వ పాలకవర్గాలకు తెలియపరుస్తూ పరిష్కరించుకునే ప్రయత్నం ప్రజలు చేస్తున్న జిల్లా కేంద్రంలో అందుకు భిన్నంగా ఒకరిద్దరి నాయకుల దగ్గర ప్రజా సమస్యల పరిష్కారపు దరఖాస్తుల పరిశీలన చేపడుతూ వారి వ్యక్తుల అవసరాలే పరిష్కారమయ్యేలా చూస్తున్న వైనం సంపూర్ణ పూర్తి ప్రజా సమస్యల పరిష్కారానికి నూతన ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి ప్రజా సమస్యలు పూర్తి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది

## వాసవి క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక...

**బెల్లంపల్లి, జనవరి 05(ప్రజాజ్యోతి )**

వాసవి క్లబ్ తాండూర్ మండల నూతన కార్యవర్గాన్ని ఆదివారం రోజున ఎన్నుకోవడం జరిగినది వాసవి క్లబ్ తాండూర్ నూతన అధ్యక్షులుగా మైలారపు మధుసూదన్ కార్యదర్శిగా కాసనగొట్టు మనికృష్ణ కోశాధికారిగా రాచకొండ మహేష్ లను ఎన్నుకున్నట్లు వాసవి క్లబ్ డిస్ట్రిక్ట్ కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ గోల్డెన్ స్టార్ కే సి జి ఎఫ్ కేశెట్టి సంతోష్ కుమార్ తెలిపారు ఆదివారం మంథని కేంద్రంలోని నృసింహ శివకిరణ్ గార్డెన్స్ లో జరిగిన వాసవి క్లబ్స్ వి 107 ఏ జిల్లా ప్రమాణ స్వీకారంలో భాగంగా తాండూర్ మండల కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అంతర్జాతీయ వాసవి క్లబ్ అడ్మినిస్ట్రేషన్ ప్రధాన కార్యదర్శి గార్లపాటి శ్రీనివాస్ జిల్లా గవర్నర్ ఇల్లందుల కిషోర్ కోశాధికారి వేణుగోపాల్ జిల్లా జాయింట్ సెక్రెటరీ శ్రీకాంత్ జిల్లా నాయకులు కాసం భాస్కర్ , మైలరపు అక్షయ , తరుణి జిల్లా పాల్గొన్నారు.




# సహ చట్టం బలోపేతానికి ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలి

- సమాచార హక్కు రక్షణ చట్టం 2005 సొసైటీ జిల్లా సమావేశం
- ముఖ్యఅతిథిగా పాల్గొన్న సొసైటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొండగుర్ల కమలాకర్
- ఎంసిఆర్ హెచ్ఆర్డి ట్రైనర్ అష్రఫ్

**కాఘజ్ నగర్ రూరల్, ప్రజాజ్యోతి న్యూస్:**



కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్నగర్ కేంద్రంలో సమాచార హక్కు రక్షణ చట్టం 2005 సొసైటీ జిల్లా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఉపాధ్యక్షులు కొండగుర్ల కమలాకర్, ఎంసిఆర్ హెచ్ఆర్డి ట్రైనర్ అష్రఫ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కమలాకర్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం బలోపేతానికి ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని సూచించారు. సమాచార హక్కు చట్టం సామాన్య ప్రజలకు రాజ్యాంగబద్ధంగా వచ్చిన వజ్రాయుధమని అన్నారు. సహ చట్టం ప్రభుత్వ కార్యాలయాల్లో పారదర్శకత జవాబుదారితనం ఉద్దేశంతో రావడం జరిగిందన్నారు. సహ చట్టాన్ని స్వలాభ ప్రయోజనాల కొరకు ఉపయోగించుకోరాదని తెలిపారు. సహ చట్టం ఉద్దేశం కొరకు, సొసైటీ నియమ నిబంధనల ప్రకారం సహ చట్టంపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. ప్రతి ప్రభుత్వ కార్యాల్లో సమాచార బోర్డు పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయాలని అన్నారు. రాష్ట్ర సమాచార కమిషన్ ను త్వరగా ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. సమాచార కమిషన్ లేకపోవడంతో పిఐఓ, మొదటి అప్పిలేట్ అధికారి దరఖాస్తుదారులకు సరైన సమాచారం అందించడం లేదన్నారు. దీనితో సహ చట్టం అమలు కుంటు పడుతుందని అన్నారు. ప్రజలకు సహ చట్టంపై విశ్వాసం సన్నగిల్లే అవకాశం ఉందని అన్నారు. ప్రభుత్వ అధికారుల సమన్వయంతో సహ చట్టంపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సొసైటీ సభ్యులకు సూచించారు. ఎంసిఆర్ హెచ్ఆర్డి ట్రైనర్ అష్రఫ్ మాట్లాడుతూ సహ చట్టంలోని సెక్షన్ 3 ప్రకారం ప్రతి ఒక్క దేశ పౌరుడు సమాచారం తెలుసుకునే హక్కు ఉందన్నారు. సెక్షన్ 6(1) ప్రకారం దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. సెక్షన్ 4 (4) ప్రకారం స్థానిక అధికార భాషలో సమాచారం పొందవచ్చు అన్నారు. సెక్షన్ 19(1) ప్రకారం మొదటి అప్పీల్ చేసుకోవచ్చని, సెక్షన్ 19 (3) ప్రకారం రెండవ అప్పీల్ రాష్ట్ర సమాచార కమిషన్ కు చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ జిల్లా అధ్యక్షులు కబీర్, జిల్లా ప్రధాన కార్యదర్శి వంగారి ప్రవీణ్, జిల్లా సహాయ కార్యదర్శి లింగయ్య, జిల్లా మీడియా కన్వీనర్ రాజలింగు, జిల్లా యూత్ కన్వీనర్ కిరణ్ కుమార్, కాగజ్నగర్ నియోజకవర్గం ఇంచార్జ్ మాదాసు నాగేష్, ఆసిఫాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ రవిదాస్, బెజ్జూరు మండల కార్యదర్శి మహేష్, సభ్యులు రవీందర్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## వాహనదారులు డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరి

**బెజ్జూర్ జనవరి 5 (ప్రజా జ్యోతి ):**

మండల కేంద్రంలో ని వారసంతలో ఆదివారం ఎస్సై ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ వాహనదారులకు డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలని అన్నారు ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి. ప్రతి ఒక్కరూ సరైన పత్రాలు ఉంచుకోవాలన్నారు. అతివేగం వల్ల రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. మందు పానీయాలు సేవించి వాహనాలు నడపరాదని అన్నారు.




# ఆగని బలవన్మరణాలు కంటతడి పెడుతున్న కుటుంబ సభ్యులు

**సెల్ఫీ వీడియో తీసుకుంటూ పురుగుల మందు తాగిన యువకుడు**

**గ్రామంలో వరుసగా సంఘటనలు**

**అవగాహన లేక బలి అవుతున్న యువకులు**



*కౌటాల:జనవరి 05(ప్రజా జ్యోతి )*

కొమురం భీం జిల్లా కౌటాల మండలం లోని బోధం పల్లి గ్రామంకు చెందిన కర్ణం వెంకటేష్ తండ్రి సాంబయ్య, కుటుంబాల కలహాలతో సెల్ఫీ వీడియో తీసుకుంటూ పురుగుల మందు తాగడం జరిగింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం ఇంటికాడ చిన్న చిన్న గొడవలు జరగడం వలన మన స్థాపానికిగురి అయ్యి పురుగుల మందు తాగినట్టు తెలుపుతున్నారు.వెంకటేష్ ఆటో నడుపుకుంటూ జీవనాన్ని కొనసాగించేవారు. వీరికి ఒక అన్న రాజశేఖర్ తల్లి సత్యక్క వ్యవసాయం చేసి జీవనాన్ని కొనసాగించేది. కొడుకు వెంకటేష్ పురుగుల మందు తాగడం ద్వారా కుటుంబం శోకసముద్రంలో మునిగింది. వెంకటేష్ చికిత్స మేరకు ఇస్గాం 12 నంబరు గల గ్రామానికి తీసుకువెళ్లారు.వెంకటేష్ పరిస్థితి ఇప్పుడు తటస్థంగా ఉందని కుటుంబ సభ్యులు తెలిపారు.

### గ్రామంలో ఆగని బలవన్మరణాలు

గతంలోని బోధన్ పల్లి గ్రామంలో పురుగుల మందు తాగి యువకులు చనిపోయారు. కొండ కమల్నాథ్, విట్ట బాయి, కన్నెపల్లి కి చెందిన గౌత్రే గణపతి, పురుగుల మందు తాగిచనిపోవడం జరిగింది. సంఘట్నాలు జరిగి సంవత్సరం కూడా కాకముందే వెంకటేష్ పురుగుల మందు త్రాగటం గ్రామస్తులను భయ భ్రాంతికి గురిచేస్తుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా యువతకు ఆత్మవిశ్వాసం పై అవగాహన సదస్సులు కలిగించి చెడు దారులకు తోడ్పడకుండా యువతను చైతన్యం చేయాలని కోరుకుంటున్నారు.

## మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలలోని ఆదివాసీల సంక్షేమమే పోలీసుల ప్రధాన ధ్యేయం వాంకిడి ఎస్ఐ ప్రశాంత్



*వాంకిడి, జనవరి 05( ప్రజా జ్యోతి )*

పోలీసులు మీకోసం కార్యక్రమంలో భాగంగా మండలం లోని చౌపన్ గూడా గ్రామ పంచాయతీ పరిధిలో, చలి తీవ్రతతో ఇబ్బంది పడుతున్న 100 మంది ఆదివాసి కుటుంబాలకు దుప్పట్లు, రెండు క్వింటల్లా బియ్యాన్ని ఎస్సై ప్రశాంత్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలలో నివసిస్తున్న ఆదివాసి గిరిజనుల కోసం మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపడతామని, కమ్యూనిటీ పోలీసింగ్ వల్ల ప్రతి మారుమూల గిరిజన ప్రాంతాలలో పోలీసులు అందుబాటులో ఉంటారని ఆయన తెలిపారు, అపరిచిత వ్యక్తుల సమాచారం తెలిస్తే పోలీస్ స్టేషన్లో, లేదా 100 కు కాల్ చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అన్నిగా, పోలీస్ సిబ్బంది గణేష్, ధనరాజ్, కైలాస్, బలిరామ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు సంఘం క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్సీ దండే విఠల్



*కాగజ్ నగర్ టౌన్, జనవరి 5 (ప్రజా జ్యోతి ):*

కాగాజ్ నగర్ పట్టనకేంద్రంలో ని మున్నూరు కాపు సంఘ భవనంలో మున్నూరు కాపు సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్సీ దండే విఠల్ మాట్లాడుతూ మున్నూరు కాపు సంఘం అబివృద్ధి కి తన వంతు సహకారం ఉంటుందని అన్నారు కాగజ్ నగర్ మున్నూరు కాపు సంఘ అబివృద్ధి కోసం 25 లక్షల నిధులు మంజూరు చేయిస్తానని అని అన్నారు మున్నూరు కాపు కుల బంధవులు ఎమ్మెల్సీ దండే విఠల్ గారిని శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం సిర్పూర్ నియోజక వర్గ అధ్యక్షులు కలికోట రమణయ్య, గజ్జి రామయ్య, ఎమ్మని సంతోష్ ,కిషన్ రావు,గజ్జల లక్ష్మణ్, తాటి రాంచందర్, రవి పటేల్, తాటి శ్రీనివాస్ ,దేబ్బేటి జలపతి వివిధ మండలాల కాపు సంఘం అధ్యక్షులు నాయకు కూలబంధవులు పాల్గొన్నారు.

## పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న బెల్లంపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్



*బెల్లంపల్లి, జనవరి 05(ప్రజాజ్యోతి )*

బిఆర్ఎస్ మైనార్టీ సెక్రెటరీ మునీర్ సోదరుని కూతురి పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని ఆశీర్వదించిన బెల్లంపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల సుదర్శన్ ,ఆయనతో పాటు బెల్లంపల్లి టౌన్ మైనార్టీ ప్రెసిడెంట్ అలిభాయ్ ,మరియు 16వ వార్డు ప్రెసిడెంట్ మద్దెల గోపి ,నాయకులు చరణ్,రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## మాలి సంగం జిల్లా అధ్యక్ష ఎన్నికకు నామినేషన్ దాఖలు..



*వాంకిడి, జనవరి 05( ప్రజా జ్యోతి )*

కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా జిల్లా మండల కేంద్రంలోని మాలి సంఘం కార్యాలయంలో నూతనంగా జరుగుతున్న మాలి సంఘం జిల్లా అధ్యక్షులు ఎన్నికలకు సెండ్ ఎ వాసు నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో మాలిష్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుర్నులే నారాయణ, డివిజన్ అధ్యక్షులు మెంగజీ, మండల అధ్యక్షులు వాడే బాబురావు, మాలి సంఘం నాయకుడు తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రి భాయ్ పూలే జయంతి జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం



*బెల్లంపల్లి, జనవరి 05(ప్రజాజ్యోతి )*

నంధన వనం గార్డెన్‌లో మహిళలకు ఆటలు మరియు మహనీయుల గురించి క్విజ్ నిర్వహించడం జరిగింది సింగరేణి ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం శ్రీరాంపూర్ 140/2018 అధ్వర్యంలో 35మంది మహిళలు మరియు చిన్నారులు చాలా ఉత్సాహంగా పాల్గొన్నారు. వారికి మహనీయురాలు సమాజంలో అసమానతల మీద అలుపెరగని పోరాటం చేసి మహిళా విద్యా మరియు మహిళా హక్కుల కోసం పోరాటం చేసిన మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి భాయి పూలే అని మహిళాలంధరికి అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమం లో అసోసియేషన్ నాయకులు రెడ్పాక లక్ష్మణ్, యోసఫ్, కుక్క శ్రీనివాస్, గోదారి మురళి , వేల్పుల ప్రవీణ్, యుగేందర్ సాయి, చైతన్య దేవ్, సుందిళ్ల నరేష్ నాయకులు, సభ్యులు ,మహిళలు పాల్గొన్నారు.

## అడ్వకేట్లు పోలీసులు స్నేహపూర్వకంగా ఉండాలి



*బెల్లంపల్లి, జనవరి 05(ప్రజాజ్యోతి )*

అడ్వకేట్లు పోలీసులు ఎల్లప్పుడూ స్నేహపూర్వకంగా ఉండాలని బెల్లంపల్లి జూనియర్ సివిల్ కోడ్ జడ్జి ముఖేష్ ఏసిపి రవికుమార్ అన్నారు. బెల్లంపల్లి పట్టణంలోని ఏఎంసి క్రీడా మైదానంలో ఆదివారం జ్యుడీషియల్ పోలీసుల జట్లకు నడుమ నిర్వహించిన స్నేహపూర్వక క్రికెట్ మ్యాచ్ వారు పాల్గొని మాట్లాడారు జ్యుడీషియల్ జట్టు , పోలీస్ పోలీస్ జట్టు విజయం సాధించింది సాధించిన పోలీస్ జట్టుకు జడ్జి ముఖేష్ ట్రోఫీని అందించారు.

## జన ఔషధ పరియోజనతో పేదలకు లాభం: ఎంపీ



*జన్నారం జనవరి 5( ప్రజా జ్యోతి న్యూస్)*

జన్నారం మండలంలోని ప్రధానమంత్రి జన్వాషాధి కేంద్రాన్ని సందర్శించిన ఎంపీ గేడం నగేష్‌గారు దేశ ప్రధాని నరేంద్ర మోడీ గారు దేశ ప్రజల ఆరోగ్యం కోసం అతి తక్కువ ధరలో నాణ్యమైన మందులు అందుబాటులోకి తీసుకొచ్చారు అన్నారు దీనిని ప్రజలందరూ వినియోగించుకోవాలని కొరరు. వారి వెంట బిజెపి రాష్ట్ర నాయకులు రితీష్ రాథోడ్ గారు యజమాని ఫార్మసిస్ట్ కడ అనిల్ బిజెపి సీనియర్ నాయకులు గోలి చందు, వెంబడి సత్యం, వంగపల్లి సురేష్, ప్రేమ్ సాగర్, నల్లపు కృష్ణ పాల్గొన్నారు.